## పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీహర్ష**



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, నవంబర్ 21: ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. మంగళవారం ఆయన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌లో మంగళవారం పేట నియోజకవర్గానికి చెందిన 101 మంది, మక్తల్ నియోజకవర్గానికి చెందిన 201 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నట్లు చెప్పారు. అదేవిధంగా సోమవారం 125 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. ప్రశాంత వాతావరణంలో అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో ఓటింగ్ ప్రక్రియ జరిపినట్లు తెలిపారు. ఈనెల 22న(బుధవారం) పేట, మక్తల్ నియోజకవర్గాలకు సంబంధించి అంగ వైకల్యం ఉన్న ఓటర్లు, 80 ఏండ్లు పైబడిన ఓటర్లు ఇండ్ల వద్దే హోం ఓటింగ్ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు మయాంక్ మిట్టల్, అశోక్‌కుమార్, ఆర్డీవో రాంచందర్, సిబ్బంది పాల్గొన్నారు.

అదేవిధంగా శాసనసభ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ నిర్వహించిన వీసీలో కలెక్టర్ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు మాయాంక్ మిట్టల్, అశోక్‌కుమార్, ఆర్డీవో రాంచందర్ పాల్గొన్నారు.

## పూర్తి స్థాయి శిక్షణ పొంది ఉండాలి

**●ఎన్నికల పరిశీలకుడు బీపీ చౌహాన్**

నారాయణపేట టౌన్, నవంబర్ 21: ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఓపీవోలు పూర్తి స్థాయి శిక్షణ పొంది ఉండాలని సాధారణ ఎన్నికల పరిశీలకుడు బీపీ చౌహాన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మాస్టర్ ట్రైనర్‌లచే ఓపీవోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓపీవోలు పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకొని పీవో, ఏపీవోలకు సహకరించాలన్నారు. ఈవీఎంలపై, ఫారం 17పై అవగాహన కలిగి ఉండాలన్నారు. టెండర్ లేదా సవాల్ చేయబడిన ఓటును ఎలా పరిష్కరించాలనే విషయం తెలిసి ఉండాలన్నారు. ముగ్గురి కన్నా ఎక్కువ ఓటర్లను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించరాదన్నారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించి పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై ఎన్నికల సిబ్బందికి తగిన సూచనలు చేశారు. డిక్లరేషన్ ఫారం ఏను పరిశీలించిన తర్వాతే ఓటు వేయడానికి అనుమతించాలని, ఓటర్ ఐడీ ప్రూఫ్‌ను పరిశీలించాలన్నారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, ఉపాధ్యాయులు తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. కార్యక్రమంలో మక్తల్ రిటర్నింగ్ ఆఫీసర్ మయాంక్ మిట్టల్, అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, పేట ఆర్‌వో రాంచందర్ పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటేసేలా చర్యలు

**●ఎస్పీ యోగేశ్ గౌతమ్**

నారాయణపేట, నవంబర్ 21:ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంగళవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వారిపై నిఘా ఉంచాలని, ఓటర్లకు నగదు, మద్యం, విలువైన వస్తువులు సరఫరా చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సరిహద్దులలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి అల్లర్లు సృష్టించేవారిని ముందుగా బైండోవర్ చేయాలన్నారు. ఒకే ఊరిలో వేర్వేరు పార్టీలు ఒకే సమయంలో ప్రచారానికి అనుమతించరాదని, ఎన్నికల ప్రచారానికి వచ్చే నాయకులకు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. బందోబస్తు కోసం ఇతర రాష్ట్రాల నుండి వచ్చే పోలీసులకు వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీలు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సీఐలు రవిబాబు, శ్రీకాంత్‌రెడ్డి, రాంలాల్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై వలసలు

- **ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి**
- **బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు**

నారాయణపేట, నవంబర్ 21: నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పలువురు బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ మాజీ జడ్పీటీసీ అరుణ, అనుచరులు బీఆర్‌ఎస్‌లో చేరారు. జాజాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. బొమ్మన్‌పాడ్ గ్రామానికి చెందిన 40 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. చిన్నజట్రం గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. దామరగిద్ద మండల కేంద్రానికి చెందిన 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన బొమ్మన్ పాడ్ గ్రామం కాంగ్రెస్ కార్యకర్తలతో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోకు అన్ని మండలాల్లో అనూహ్య స్పందన వస్తుందన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసు కెళ్ళాల్సిన భాద్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. మరోసారి సంక్షేమ సర్కార్‌ను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి పెద్దపీట

**● ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి**



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఎస్‌ఆర్‌రెడ్డి కూతురు నందికరెడ్డి

నారాయణపేట, నవంబర్ 21: మహిళల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి, కూతురు నందికరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 9వ వార్డులో ఇంటింటి ప్రచారంలో వారు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. గడపగడపకు తిరుగుతూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను వివరించి మ్యానిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తే పేద మహిళలకు రూ. 400లకే సిలిండర్ అందిస్తుందని, సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా అర్హులైన పేద మహిళలకు రూ. 3000 ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇతర పార్టీలు చెప్పే మోసపూరిత వాగ్దానాలకు నమ్మరాదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న రాజేందర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, కౌన్సిలర్లు శిరీష, రాజేశ్వరీ, అనిత, సీనియర్ నాయకులు బుల్లెట్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

### ముమ్మర ప్రచారం

నారాయణపేట టౌన్, నవంబర్ 21: పట్టణంలోని 3, 7, 8, 12, 13, 15, 18 తదితర వార్డులలో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధిని, మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి రాజేందర్‌రెడ్డికి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గురులింగం, అనిత బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు శివరాం రెడ్డి, కార్తీక్, వెంకట్రాములు, హన్మంత్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చంద్రశేఖర్, సుభాశ్ తదితరులు పాల్గొన్నారు.

### దామరగిద్దలో..

దామరగిద్ద, నవంబర్ 21: మండంలోని క్యాతన్‌పల్లి, తండా, చాకలివారిపల్లి, గడిమున్‌కన్‌పల్లి, మద్దెలబీడు, కందెన్‌పల్లి, కానుకుర్తి గ్రామాల్లో బీర్‌ఎస్ నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కేవిఎన్‌రెడ్డి, శశిధర్, చంద్రమైళి, పిడుగు శ్రీనివాస్, బాబు నాయక్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### మరికల్‌లో..

మరికల్, నవంబర్ 21: ప్రజ సంక్షేమం కోసం పాటు పడుతున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వనికి పట్టం కట్టాలని జెడ్పీ వైస చైర్‌పర్సన్ గౌని సురేఖరెడ్డి, ఎంపీపీ శ్రీకళరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పాటు వెంకటాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎం పీపీ రవికుమార్, ఎంపీటీసీ గోపాల్, సూజత, మండల సివిల్‌సప్లై కమిటీ సభ్యుడు రాజేందర్ రెడ్డి,మండల కోఆప్షన్ సభ్యులు మతీన్,బీఆర్ ఎస్ నాయకులు హన్మిరెడ్డి, రామస్వామి,ఎల్.రాములు, రాజేశ్, కొండారెడ్డి,కస్బే లక్ష్మయ్య, జగదీశ్, కృష్ణయ్య, పుల్లయ్యగౌడ్, సుధకార్‌గౌడ్, రామన్‌గౌడ్, బాలకృష్ణ, హచ్‌శ్రీనివాసులు,మండల పార్టీ అద్యక్షులు తిరుపతయ్య, కార్యదర్శి కృష్ణారెడ్డి, గాదం మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

### ధన్వాడలో..

ధన్వాడ, నవంబర్ 21: మండల కేంద్రంతో పాటు కొండపూర్ గ్రామంలో జెడ్పీటీసీ విమాలదేవి, సర్పంచ్ చిట్టెం అమరేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, సురిగౌడ్, అంజియాదవ్, టైలర్ శ్రీనివాస గౌడ్, శివాజీ, కొండారెడ్డి,సురేవ్‌రెడ్డి,రాములు,గోపల్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### పేట మండలంలో..

నారాయణపేటరూరల్,నవంబర్21: పేట మండల ం లోని అంత్వార్,బోయిన్‌పల్లి,బోయిన్‌పల్లితండా , జాజాపూర్,తిర్మలాపూర్,తిరుమల్‌దేవునిపల్లి, జిలాల్‌పూర్, చిన్నజట్రం, బోయిన్‌పల్లితాండ, భైరంకొండ,శేర్నపల్లి,సింగారం,బండగొండ,అంత్వార్,అప్పక్‌పల్లి తదితర గ్రామాలలో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకుల ఇంటిటి ప్రచారం ముమ్మరంగ కొనసాగింది. కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షుడు అలీశేర్ నాయకులు అద్దాల వెంకటప్ప, జావిద్,కంపిలిరాములు,రాఘవేంద్ర, నసీర్, హన్మంతు, గుండప్ప,రవినాయక్,వెంకట్‌నాయక్, కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

### కోయిలకొండలో..

కోయిలకొండ నవంబర్ 21: ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి తోనే నారాయణపేట అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడం జరిగిందని బీఆర్‌ఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని బూర్గుపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.



నారాయణపేట పట్టణంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మరికల్ మండలంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు